## సుభాషితములు

"ఉపదేశము నిజముగా ఉపదేశము కాదు----- మీరు ఇక్కడికి వచ్చెదరు, మరియు మీ అంతల మీరు సహాయము చేసికొనుటకు నేను సహాయము చేసెదను. నేను మిమ్మల్ని శిష్యులుగా చేయుటకు రాలేదు--- నేను మీరు గురువులగుటకు సహాయము చేయ వచ్చాను".

*సద్గురువు శ్రీ చింగ్ హాయ్ గారు*

" ప్రతివారికిదువరకే ఎలా ధ్యాన్నము చేయవలయునో తెలియును, కాని మీరు తప్పు విషయములపై ధ్యాన్నము చేయుదురు. కొంత మంది వ్యక్తులు అందమైన ఆడ పిల్లల మీద ధ్యాన్నము చేయుదురు. కొంత మంది డబ్బు మీద, కొంత మంది వ్యాపారము మీద. ప్రతి సారి నీవు పూర్తి శ్రద్ధను హృదయపూర్వకంగా ఒక విషయముపై ఉంచినచో అదియే ధ్యాన్నము. నేను కేవలము దేవుడియొక్క అంతర్ శక్తి, కరుణ, ప్రేమ మరియు దయగుణములపై శ్రద్ధ చూపుదుము".

*సద్గురువు శ్రీ చింగ్ హాయ్ గారు*

"ఉపదేశమనగా ఒక క్రొత్త జీవితము, ఒక క్రొత్త అంతస్తులో ప్రారంభమగుట అని అర్థము. పావన పురుషుల వలయములోని ఒక మనిషిగా అగుటకు గురువుగారు నిన్ను అంగీకరించారని అర్థము. అప్పుడు నీవు ఏమాత్రము మామూలు మనిషివి కావు. నీవు ఉల్లాస పరచబడినావు, పూర్వకాలములో దానిని వారు "బాప్టిస్ట్ " అని "గురువులో ఆశ్రయము తీసికొనుట" యనిరి.

*సద్గురువు శ్రీ చింగ్ హాయ్ గారు*

# ఉపదేశము క్వాన్ ఇన్ పద్ధతి

నిజాయతిగా నుండి సత్యమును తెలుసుకొనుటకు మరియు ఎక్కువగా కోరువారికి, గురువు శ్రీ చింగ్ హాయ్ గారు క్వాన్ ఇన్ పద్ధతిలో ఉపదేశము చేయును. ఈ చైనీసులోనున్న అక్షరములకు "క్వాన్ ఇన్ " అర్థము ఏమనగా వణకు (కంపించు) శబ్దము యొక్క చింతన. ఈ ధ్యాన్న పద్ధతిలో అంతర్ కాంతి మరియు అంతర్ శబ్దము కలిసియున్నవి. పురాతన కాలమునుండి ఈ అంతర్ అనుభవములు ఈ ప్రపంచములోని అన్ని మతముల ఆధ్యాత్మికి సాహిత్యములో మళ్ళీ, మళ్ళీ వర్ణించబడినవి.

ఉదాహరణకు, క్రైస్తవ బైబిల్ లో ఇలా ఉన్నది, " మున్ముందు మాట ఉండెను, మరియు ఆ మాటే దేవునితో ఉండెను. మరియు ఆ మాటే దేవుడు. ఈ మాటనే అంతర్ శబ్దము. దీనినే లోగోస్ అని, శబ్ద్ అని, తావో అని, శబ్ద ప్రవాహము అని, నామ్ లేక స్వర్గ సంగీతము అని పిలువబడినవి. గురువు శ్రీ చింగ్ హాయ్ గారు ఈ విధముగా చెప్పుచున్నారు. ప్రతి జీవిలోను ఇది కంపించును మరియు పూర్తి విశ్వమును భరించును. ఈ అంతర్ సంగీతము అన్ని గాయములను తగ్గించ గలదు, అన్ని కోరికలను నెరవేర్చును, మరియు ప్రపంచపు అన్ని దాహములను తీర్చును. ఇది అంతయు ప్రేమనే, మరియు చాలా శక్తివంతమైనది. మనము ఈ శబ్దముతో చేయబడినాము. కావున, దీనితో స్పర్శ (కలయిక) మన హృదయములకు శాంతిని మరియు తృప్తిని తెచ్చును. ఈ శబ్దమును విన్న తదుపరి మన పూర్తి వ్యక్తిత్వము మారును, మన జీవితము పై ఉన్న పూర్తి ధృక్పదము మంచి కొరకు గొప్పగా మార్చబడును. దైవ కాంతియే అంతర్ కాంతి." అంతర్ కాంతి పొందుట" అను మాటలో సూచించిన కాంతి అదియే. ఆ కాంతియొక్క తీవ్రత విస్తృతి సూక్ష్మ ప్రకాశమునుండి చాలా కోట్ల సూర్యుల ప్రకాశము వరకు గలదు. మనము అంతర్ కాంతి మరియు శబ్దము ద్వారా దేవుడిని తెలిసికొందుము.

క్వాన్ ఇన్ పద్ధతిలో చేయు ఉపదేశము ఒక రహస్యమైన ఆచారము కాదు, లేక క్రొత్త మతములో చేరుటకు మత సంభంధ కార్యము కాదు. ఉపదేశ సమయమున, అంతర్ కాంతి మరియు అంతర్ శబ్దముతో ధ్యాన్నము చేయుటకు ప్రత్యేక బోధ చేయబడును. గురువు శ్రీ చింగ్ హాయ్ గారు, "ఆధ్యాత్మిక ప్రసారము"చేయును. దైవిక ఉనికియొక్క ఈ మొదటి రుచి మౌనముగా ఇవ్వబడును. మీకు ఈ "జ్ఞాన కన్ను" తెరుచుటకు గురువు శ్రీ చింగ్ హాయ్ గారు భౌతికముగా అక్కడ ఉండ నవసరములేదు. ఈ ప్రసరణ, ఈ పద్ధతియొక్క ఒక ముఖ్య భాగము. గురువు గారి కరుణ లేనిచో ఈ ప్రసార పద్ధతి చాలా తక్కువ లాభము కలుగ జేయును.

తక్కువ లాభము కలుగ జేయును.

ఉపదేశము జరిగిన వెంటనే నీకు అంతర్ శబ్దము వినవచ్చును, మరియు అంతర్ కాంతి చూడవచ్చును. అందుకే ఈ సంభవమును ఒక్కొక్కప్పుడు " ఆకస్మిక మైన" లేక తక్షణ అంతర్ వెలుగు పొందుట" అని అందురు. గురువు శ్రీ చింగ్ హాయ్ గారు అన్ని మతముల వారిని మరియు అన్ని వృత్తుల వారిని ఉపదేశమిచ్చుటకు స్వీకరించును. మీరు మీ నమ్మకముల పద్ధతి మరియు మీ ప్రస్తుత మతములను మార్చ నవసరము లేదు. మీరు ఏ సంఘములోనూ చేరవలసిన అవసరము లేదు. లేక నీ ప్రస్తుత జీవిత పద్ధతి అనుకూలముగా లేనిచో నీవు ఏవిధముగాను పాల్గొన అవసరములేదు.

ఎట్లైనను నీవు శకాహారిగా మారవలెను. ఉపదేశము పొందుటకు ముందు కావలసిన అవశ్యకత ఏమనగా జీవితాంతము శాకాహారిగా ఉండు ఒప్పందమే.

ఈ ఉపదేశము ఉచితముగా (డబ్బు లేకుండా) ఇవ్వ బడును. ప్రతి రోజు క్వాన్ ఇన్ పద్ధతితో ధ్యాన్నము చేయుట మరియు ఐదు నియమములు పాటించుట.
నీకు హాని కలుగకుండా వెరే ఇతర నివసించు జీవులకు హాని కలుగకుండా ఈ నియమములు నీకు దారి చూపి సహాయము చేయును. ఈ అభ్యాసములు నీ యొక్క మొదటి అంతర్ వెలుతురు పొందు అనుభవములు లోతుగా బల పరచి ముందుముందుగా ఉన్నత అంతస్తు స్మృతి పొందుటకు లేక దైవత్వము పొందుటకు అనుమతించును. ప్రతి రోజు అభ్యాసము చేయనిచో నీ యొక్క అంతర్ వెలుతురు పొందు స్థితిని తప్పకుండా మరచి పోయి మరియు మామూలి స్మృతి అంతస్తుకు తిరిగి వచ్చెదరు.

మనము స్వయం సంపూర్ణులుగా అగుటకు బోధించుటయే గురువు శ్రీ చింగ్ హాయ్ గారి యొక్క లక్ష్యము. ఆశ్రయము లేక ఏవిధమైన స్త్రీ ధనము లేకుండా గురువు శ్రీ చింగ్ హాయ్ గారు వాళ్ళంత వాళ్ళు, ప్రతి ఒక్కరు అభ్యాసము చేయగల పద్ధతిని భోధించును. అనుచరులు, పూజ చేయు వారు లేక శిష్యులు లేక డబ్బు లిచ్చి సభ్యులుగా నుండి సమాజము స్థాపించు వారికొరకు ఆమె చూడడము లేదు. ఆమె డబ్బును, సాష్టాంగ నమస్కారములను మరియు బహుమానములను అంగీకరించదు. కావున మీరు ఇవ్వనవసరములేదు.

నిత్య జీవితములో మీయొక్క నిజాయితీని మరియు ధ్యాన్న అభ్యాసముచే మీ పవిత్రపు అభివృద్ధిని ఆమె అంగీకరించును.